# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 65 | గురువారం, 20 నవంబర్ 2025






# దొడ్డు బియ్యం.. మట్టి పాలు!

- జిల్లాలో 666 మెట్రిక్ టన్నుల నిల్వ బియ్యం
- టెండర్ కాక నిల్వ ఉన్న దొడ్డు బియ్యం
- 8 నెలలవుతున్న పట్టించుకోని ప్రభుత్వం
- పురుగుల దొడ్డు బియ్యంతో సన్నబియ్యంకు ఇబ్బందులు
- ఆందోళన చెందుతున్న రేషన్ డీలర్లు

**పాలకుర్తి వాణి, జనగామ ప్రత్యేక ప్రతినిధి :** రాజుల సొమ్ము.. రాళ్లపాలవుతున్నట్టు.. రేషన్ షాపులు నిల్వ ఉన్న దొడ్డు బియ్యం ప్రభుత్వం తీసుకు వెళ్లాక, టెండర్ వెయ్యాక, రేషన్ షాపులోనే 8 నెలలుగా నిల్వ ఉంటుంది. పరుగులు పట్టి, మట్టి పాలవుతున్నాయి. ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు సంఘం నాయకులు దొడ్డు బియ్యంను తీసుకు వెళ్లాలని మొర పెట్టుకున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. దీంతో రేషన్ షాపుల్లో ఉన్న సన్నబియానికి తోడు నిలువున్న దొడ్డు బియ్యం పురుగులు పట్టడం, మట్టి పాలవు కావడంతోంది. ప్రస్తుతం ఉన్న సన్నబియ్యం వాటి తో పాడవుతున్నాయి.

## అన్ని రేషన్ దుకాణాల్లో ఇదే పరిస్థితి

జనగామ జిల్లాల్లో 335 రేషన్ షాపులు ఉన్నాయి. పేదలకు సన్నబియ్యం పంపిణీ చేసిన క్రమంలో జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యం ఒకేసారి పేదలకు పంపిణీ చేయగలరని అధికారుల ఆదేశాల మేరకు రేషన్ డీలర్లు పంపిణీ చేశారు. గతంలో ఉన్న దొడ్డుబియము షాపులో నిల్వ ఉండటంతో పురుగులు పడుతున్నాయని ఉన్న దొడ్డుబియమును వెనకకిఉన్న బియమును తీసుకువెళ్లామని వాటిని భద్రపరచాలని చెప్పారు. కానీ అధికారులు 8 నెలలు పాటు కాలయాపనతో జరుపుతున్న వాటి గురించి పట్టించుకోవడం లేదు. జిల్లాలోని 666.119 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం రేషన్ షాపుల్లో నిల్వ ఉన్నాయి. దాదాపు కోటి రూపాయలు పైగా విలువైన బియ్యం పాడైపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. జనగాం జిల్లాల్లో 335 రేషన్ షాపులు ఉండగా గత జూన్ నుంచి రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం సన్నబియ్యము అందిస్తుంది. అప్పటికే రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం నిల్వలు ఉన్నాయి. వాటికి టెండర్ వేసి తీసుకోవలసిన సర్కారు పట్టినట్టు వివరిస్తుంది. స్పష్టంగా నిలువున్న దొడ్డుబియ్యం పురుగులు పట్టి ముక్క వాసన మట్టి పాలవుతున్నాయి. రేషన్ షాపులకు ప్రతినెల వచ్చే సన్నబియ్యంతో రేషన్ షాపుల్లో స్థలం సరిపోక అవి కూడా పురుగులు పడుతున్నాయి. దొడ్డు బియ్యమును ప్రభుత్వం వెనుకకు తీసుకెళ్లాలని డీలర్లు ఉన్నతాధికారులను కోరినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

## తూర్పాలం పట్టిన బియ్యం

నిల్వ వున్న దొడ్డు బియ్యం ప్రభుత్వం వెనుకకు తీసుకు వెళ్లకపోవడంతో ఉన్న సన్న బియ్యానికి పురుగు పట్టడం పాడు కావడంతో లబ్ధిదారులు పంపిణీ సమయంలో డీలర్లతో ఘర్షణ దిగుతున్నారు. దొడ్డు బియ్యం తోడు సన్న బియ్యం రేషన్ షాప్ లో ఉండడంతో పురుగులు పట్టడం ముక్కి పోవడం జరుగుతుందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జనగాం జిల్లాలోని కొన్ని రేషన్ షాపుల్లో దొడ్డు బియ్యం పురుగు పట్టడంతో సన్నబియానికి ఖరాబ్ అవ్వటం, ముక్క వాసన రావడంతో ఆ డీలర్లు కూలీలను పెట్టి తూర్పున పట్టించారు. ఈ విషయాన్ని ఉన్నంత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు.

## దొడ్డు బియ్యాన్ని తీసుకువెళ్లండి : రేషన్ డీలర్లు

జిల్లాలో రేషన్ షాపులో నిలువున్న దొడ్డు బియ్యమును ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని వెనుక తీసుకువెళ్లే ప్రయత్నం చేయాలని డీలర్లు కోరుతున్నారు. దొడ్డు బియ్యం నిల్వ ఉండటంతో సన్నబియ్యం గోదాము నుంచి దిగుమతి చేసుకోవడానికి స్థలం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నిలువున దొడ్డిబియ్యం తో సన్న బియ్యం పాడవుతున్నాయని నెలలకొద్దీ రేషన్ షాపులో దొడ్డు బియ్యం నిల్వ ఉండడంతో ఎలుకలు పందికొక్కులు బియ్యంను పాడు చేస్తున్నాయని మట్టి పాలవుతున్నాయని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




**పార్ట్-2**

- నరసింహుడి మాయమాటలకు సపోర్ట్ చేసేది ఎవరు?
- ఇసుక అక్రమ రవాణాపై అసలేం జరుగుతోంది?
- దశాబ్దాలుగా ఆ వ్యక్తి ట్రాక్టర్లకి అడ్డే లేదా?

3 లో


# ఎవరి అండదండలతో ఈ దందా..!

అక్రమ ఇసుక వ్యాపారంలో ఆరితేరిన నరసింహుడిపై సామాజిక మాధ్యమాల్లో ఎక్కడ చూసినా చర్చలు కొనసాగాయి. గుసగుసలు వినిపించాయి. ఇంతలా దందా చేస్తున్నారా అని పలువురు నివ్వెర పోయారు. తక్కువ రేట్లకు ఇసుకను కొనుగోలు చేసి రహస్య ప్రాంతాల్లో భద్రపరిచి ఈ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపించాయి. మాఫియా తరహాలో ముందస్తు రెక్కి నిర్వహించి ఇసుకను రవాణా చేయడం ఆయన నైజం కావడంతో పలువురు ఆశ్చర్యపోతున్నారు. నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లతో హల్చల్ చేస్తూఉండడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో ఇబ్బందిగా మారుతుందని వాపోతున్నారు. పెద్ద పెద్ద శబ్దాలతో పాటలు పెట్టుకుని ప్రధాన రహదారులపై వేగంగా వాహనాలు నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణా ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. - పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




# మహిళల ఉన్నతి.. తెలంగాణ ప్రగతి

- ఆడబిడ్డలకు సారెగా ఇందిరమ్మ చీర
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




**పాలకుర్తి వాణి, జనగామ:** ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమంపై సచివాలయం నుండి బుధవారం అన్నిజిల్లాల కలెక్టర్లు, మహిళా సమాఖ్య సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకాటి శ్రీహరి, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరల పంపిణీని ప్రారంభించుకున్నామన్నారు. ఆడబిడ్డలకు సారె, చీర పెట్టడం తెలంగాణ సంప్రదాయం ఇందులో భాగంగా ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నియోజకవర్గాల్లోని అన్ని మండల కేంద్రాల్లో విడతల వారీగా ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలన్నారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం పేరుతో ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టండన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడమే కాదు.. వాటికి మహిళలను యజమానులను చేశామన్నారు. కోటి మంది మహిళలలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇవాళ్టి నుంచి డిసెంబర్ 9 వరకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. మార్చి 1 నుంచి 8 వరకు పట్టణ ప్రాంతాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ ఉంటుందన్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులతో.. మహిళా సమాఖ్య వారితో మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న 11,237 స్వయం సహాయక సంఘాలలో 1,36,747 మంది సభ్యులు ఉన్నారని.. 115143 మందికి ఇప్పటివరకు ఇందిరమ్మ చీరలు వచ్చాయని తెలిపారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక అధికారిని నియమిస్తా మన్నారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ లు పింకేష్ కుమార్, బెన్ షాలోమ్, ఏ పి డి నూరోద్దీన్ పాల్గొన్నారు.



# ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం

**పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

పాలకుర్తి వాణి, పాలకుర్తి : ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ అని, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో పేదల కష్టాన్ని అర్థం చేసుకునే ప్రభుత్వమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 119 మంది నిరుపేద లబ్ధిదారులకు రూ.38 లక్షల 12 వేల 500 రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం అంటే ఇది. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో ప్రతి కుటుంబం భరోసా పొందేలా, అవసర సమయంలో ప్రభుత్వం చేతెత్తి నిలబడేలా చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ సహాయనిధి ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తక్షణ సహాయం అందించడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రతి పేదవాడి కష్టాన్ని అర్థం చేసుకునే ప్రభుత్వం ఇది. సీఎం సహాయనిధి ద్వారా చికిత్స ఖర్చులు, ప్రమాదాలు, లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక సహాయం అందించడం ద్వారా ప్రజల జీవితాల్లో కొంత ఉపశమనం కలిగించగలగడం మాకు సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. వారి సూచనల మేరకు, లబ్ధిదారుల దరఖాస్తులను వేగంగా పరిశీలించి, అర్హులైన వారికి పారదర్శకంగా చెక్కులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు సీఎం సహాయనిధి పట్ల సంతోషం వ్యక్తం చేసి, ఎమ్మెల్యే గారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ మంజుల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, బిల్లా సుధీర్ రెడ్డి, వీరమనేని యా కాంతారావు, డాక్టర్ జి వై సోమయ్య, ఎండి మదర్, గాదె పాక భాస్కర్, ములుగురి యాకయ్య గౌడ్, పన్నీర్ వెంకన్న, మన్నెమ్మ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సోమేశ్వరాలయంలో అయ్యప్ప భక్తుల సందడి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో బుధవారం అయ్యప్ప భక్తులు సందడి చేశారు. పూజలతో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. మాలధారణ భక్తులు వేకువజామున పూజలు చేయడంతో ఆలయంలో చారిత్రక శోభ, అయ్యప్ప నామస్మరణలతో దేవస్థానం మారు మోగింది.





# అన్ని విధాల సహాయం అందిస్తా

**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలంలోని తొర్రూరు(జే) గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామ సీనియర్ నాయకులు ఇంతలా రాజయ్య, పసులది దేవయ్య, కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు. ఆయా కుటుంబాల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి, వారికి అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తామని ఝాన్సీ రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పాలకుర్తి మండలంలోని లక్ష్మినారాయనపురం గ్రామంలో ఇటీవల మరణించిన గ్రామ సీనియర్ నాయకులు మజ్జిగ రమేష్, సోమనారాయన, బండిపల్లి ఉప్పలయ్య, కుటుంబాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి పరామర్శించారు. వారి వెంట బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ఏఎంసి చైర్మన్ లావుడియా మంజుల,మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, వీరమనేని యాకాంతరావు, చిలువేరి కృష్ణమూర్తి, మొలుగురి యాకయ్య గౌడ్, జలగం కుమార్, మండల నాయకులు, గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల్లో పారదర్శకంగా ఉండాలి

- ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి
- ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవో

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకుర్తి ఎంపీడీవో వేదవతి బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎంపీడీఓ ని స్వాగతిస్తూ, మండలాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం, నాణ్యతపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజలతో అనుసంధానం పెంచి, గ్రామ స్థాయిలో సమస్యలను చురుకుగా గుర్తించి పరిష్కరించాలని వారు సూచించారు. పాలకుర్తి మండలంలో ప్రాధాన్యతతో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా పనిచేసి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సేవలు చేరేలా కృషి చేస్తామని ఎంపీడీఓ ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

## మైనార్టీ నేత కుటుంబానికి పరామర్శ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి టౌన్:** మైనార్టీ కాంగ్రెస్ నాయకులు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండీ అబ్బాస్అలీతో పాటు కుటుంబ సభ్యులను టీపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి బుధవారం నివాసానికి వెళ్లి పరామర్శించారు. అలీ తల్లి రహిమత్ బి ఇటీవల చనిపోయారు. విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి ఎండి అబ్బాస్ అలీని, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు md మదార్ ను పరామర్శించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ మండల అధ్యక్షులు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్, మాజీ సర్పంచ్ యాకాంతరావు, పట్టణ అధ్యక్షులు నాగన్న, పన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## విద్యా రంగంలో తెలంగాణ

# దేశానికే రోల్ మాడల్

- వరంగల్ ఎంపీ కడియం కావ్య
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం

**పాలకుర్తి వాణి, జఫర్‌గఢ్:** జఫర్‌గఢ్ మండలంలోని కస్తూర్బా గాంధీ ఆదర్శ పాఠశాలకు అలాగే స్టేషన్‌ఘన్‌పూర్ మండలం నమిలిగొండ లోని కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాలలకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ సమాజంలో మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని, మహిళల పురోగతినే దేశ పురోగతిగా భావించాలి అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ బలోపేతం కోసం పని చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థినిలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని విద్యలో ముందుకు సాగాలని సూచించారు. బాలికలు సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ చదువుకు మాత్రమే జీవితాలను మార్చే శక్తి ఉందని, చదువుతోనే ఆర్థిక స్వేచ్ఛ, సమాజంలో గౌరవం లభిస్తాయని తెలిపారు. విద్యా,



ఉద్యోగం, ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం తోనే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు. బాలికలు సెల్ ఫోన్, సోషల్ మీడియా జోలికి వెళ్లకుండా కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కేవలం మహిళలు విద్యావంతులు అయితేనే కుటుంబం బాగుపడుతుందని, కుటుంబాన్ని, పిల్లలను సరైన మార్గంలో నడపగలదని పేర్కొన్నారు. అత్యధిక గురుకుల పాఠశాలలతో విద్యా రంగంలో తెలంగాణ దేశానికే రోల్ మాడల్ గా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 1600గురుకుల పాఠశాలలో సుమారు 8లక్షల మంది విద్యార్థులు ఉన్నారని అందులో దాదాపు 5లక్షల మంది బాలికలే ఉన్నారని తెలిపారు. రెండు పర్యాయాలు విద్యా శాఖ మంత్రి గా పని చేశానని అప్పుడు గురుకులాల ఏర్పాటులో బాలికలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చానని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతీ మాడల్ స్కూల్ లో హాస్టల్ సదుపాయం ఏర్పాటు చేశానని అన్నారు. రాష్ట్రంలో యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 200కోట్ల నిర్మించనున్న ఒక్కో పాఠశాలలో ఒకే కాంప్లెక్స్ లో 4 గురుకులాలు ఉండనున్నాయని తెలిపారు. స్టేషన్గన్పూర్ నియోజకవర్గంలో జఫర్ గడ్ మండలం కొన్నాయిచలం వద్ద యాంగ్ ఇండియా స్కూల్ నిర్మించనున్నట్లు తెలిపారు.స్టేషన్ ఘనపూర్ కస్తూరిభా గాంధీ, ఆదర్శ పాఠశాలలకు 28లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి లో భాగంగా కోటి రూపాయలతో జఫర్ గడ్ ప్రధాన రహదారి నుండి కస్తూరిభా గాంధీ పాఠశాల వరకు సిసి రోడ్డు నిర్మాణంతో పాటు లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే మంజూరు అయిన 45లక్షలతో పనులు జరుగుతున్నాయని అన్నారు. వాటితో పాటు టాయిలెట్స్, బాత్రూం, సంప్, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి మరో కోటి రూపాయలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మొత్తం సుమారు 3కోట్లతో కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్లను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాని తెలిపారు. పోలీస్ అధికారులు ఈ ప్రాంతాన్ని సెక్యూరిటీ జోన్ గా పరిగణించి రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, విద్యా శాఖ అధికారులు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎవరి అండదండలతో ఇసుక దందా

# కొనసాగుతోంది

- నరసింహుడి మాయమాటలకు సపోర్ట్ చేసేది ఎవరు
- ఇసుక అక్రమ రవాణాపై అసలేం జరుగుతోంది?
- దశాబ్దాలుగా ఆ వ్యక్తి ట్రాక్టర్లకి అడ్డే లేదా?

**పాలకుర్తి వాణి, ప్రత్యేక ప్రతినిధి:**

దేవరుప్పుల, పాలకుర్తిలో అక్రమ ఇసుక దందా ప్రతినిత్యం కొనసాగుతోంది. నెంబర్ ప్లేట్లు లేని ట్రాక్టర్లలో ఈ అక్రమ దందా.. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా సాగుతోంది. ఈ వ్యాపారంలో దశాబ్దాలుగా పాతుకుపోయిన ఓ నరసింహుడి అక్రమానికి అడ్డు అదుపు లేకుండా పోతుంది. ఇసుక రవాణాలో అసలు ఏం జరుగుతుంది? మాయగాడికి సహకరిస్తున్నది ఎవరు? అనే చర్చ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. పాలకుర్తి వాణి కథనంతో అటు ఇంటెలిజెన్స్, నిఘా వర్గాలు సైతం ఆరాధిస్తున్నాయి. ఓ పార్టీకి చెందిన కీలక నేతతో పాటు ఓ పోలీసు ఉన్నతాధికారి సైతం ఈ అక్రమ దందాపై విస్తుపోయే నిజాలు తెలియజేయడం విశేషంగా మారింది.

### అలా పట్టుకోవడం..
### ఇలా వెళ్లిపోవడం

ఈ అక్రమ ఇసుక రవాణాలో నరసింహుడి మాయలీలలు అంతా కావు. వందలసార్లు ఆయన ట్రాక్టర్లను పోలీసులు, అధికారులు పట్టుకున్నా.. షరా మామూలుగా విడిపించుకుపోవడం ఆయన నైజం. ఏ అధికారితో ఎలా మాట్లాడి ట్రాక్టర్లను విడిపించుకోవాలో ఆయనకు వెన్నుతో పెట్టిన విద్యగా మారింది. ఇతర ట్రాక్టర్లను పట్టుకున్న ఆయనే మధ్యవర్తిగా వ్యవహరించి పని పూర్తయ్యేలా ముందుంటారు. వాస్తవానికి ఇసుక రవాణా చేసే అన్ని ట్రాక్టర్లకు నెంబర్లు ఉన్న వాటిని మాత్రం రవాణాలో ట్రాక్టర్లకు ఏర్పాటు చేయరు. ఇతరులు కూడా ఏర్పాటు చేయొద్దని నరసింహుడే సలహాలు సూచనలు ఇచ్చి మరి ప్రోత్సహిస్తుంటారు.

### ఇంతా జరుగుతున్న..
### యథావిధిగా దందా

నరసింహుడు మాయలీలలపై సోషల్, డిజిటల్ మీడియాలో అక్రమ ఇసుకపై కథనాలు వస్తున్న.. అవేవీ పట్టింపు లేనట్లుగా వ్యాపారం కొనసాగిస్తున్నాడు. బుధవారం తెల్లవారుజామున శాతపురం ఎక్స్ రోడ్ మీదగా ఆయన ట్రాక్టర్లు రాకపోకలు కొనసాగించాయి. పాలకుర్తికి సైతం ట్రాక్టర్లు ఇసుకను రవాణా చేశాయి. కానీ అధికారులు, పోలీసులు పట్టినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంపై ఓ పోలీసు ఉన్నతాధికారిని వివరణ కోరగా.. తమ దృష్టికి రాలేదన్నారు. రాత్రి సమయాల్లో నిఘాను పటిష్టం చేస్తామన్నారు.





# రేషన్ డీలర్లకు ఏకనాయకత్వం అవసరం

## డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ బాబు

పాలకుర్తి వాణి, హైదరాబాద్ : హైదరాబాద్ వాసవి భవన్ లో బుధవారం నిర్వహించిన రేషన్ డీలర్ల సమావేశంలో ఇరు వర్గాల అద్యక్షులు బత్తుల రమేశ్ బాబు నాయకోటి రాజు , సంఘం సంఘం నేషనల్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి సమక్షంలో జరిగిన సమావేశంలో , రాష్టంలో కచ్చితంగా ప్రతి డీలర్ బాగస్వామ్యంతో ఎన్నికలు జరపాల్సినదే స్పష్టంగా తెలిపారు. డీలర్ల సంక్షేమం, అభివృద్ధి ఏకనాయకత్వంతో సాధ్యం ఆ ని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు అన్నారు. దేశ ప్రజల కనీస అవసరాలలో మొదటిది ఆహారం. ఇట్టి ఆహారాన్ని పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా అందజేయుటకై ప్రభుత్వం ఏర్పరచిన వ్యవస్థయే ప్రజా ప్రజాపంపిణీ అని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బత్తుల రమేష్ బాబు అన్నారు. కాలక్రమేణ నామ మాత్రపు కమీషన్ తో బతక లేని పరిస్థితుల్లో డీలర్ల వ్యవస్థ ఉందని, ప్రభుత్వం గౌరవ వేతనం చెల్లిస్తేనే వ్యవస్థకు శాశ్వతత్వం లభిస్తుందన్నారు. డీలర్ల సంక్షేమం, అభివృద్ధి ఏకనాయకత్వంతో సాధ్యమన్నారు. రాష్ట్రంలోని మెజార్టీ రేషన్ డీలర్ల అభిప్రాయం ప్రకారం మేము ఏక నాయకత్వ ఎన్నికలకు కట్టుబడి ఉన్నామనీ, రాష్ట్రం లో తన పేరున ఆతరైజేశన్ ఉన్న(ఆమె/అతను) డీలర్ ఎవరైనా రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలలో



పోటీ చేయవచ్చు అన్నారు. 17000 మంది డీలర్లతో ఏకనాయకత్వ ఎన్నికలు సాధ్యమా అని కొందరికి డౌట్ వుండవచ్చు కాని అది చాలా సింపుల్ గా సాధ్యమవుతుందన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341